# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# ఇష్టమైన కుమారుడు బానిసగా మారుట



**వ్రాసిన వారు**: Edward Hughes
**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.
**వివరించిన వారు**: Byron Unger; Lazarus
**దత్తత చేసుకున్న వారు**: M. Kerr; Sarah S.

**కథ** 7 **నుండ** 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*

**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**

**తెలుగు** Telugu

యాకోబు ఇంటికి తిరిగివచ్చినందున ఇస్సాకు చాలా సంతోషించాడు. యాకోబుపై పగబట్టి చంపాలనుకున్న ఏశావు కూడా తన తమ్ముడిని తిరిగి ఆహ్వానించాడు. కాని యాకోబు కుమారులు యోసేపు విషయమై సంతోషంగాలేరు. కారణం యాకోబు యోసేపును వారందరికంటే ఎక్కువగా ప్రేమించాడు.





1

పొలములో తన అన్నలందరి పనలు లేచి తన పనకు సాష్టాంగపడినట్లు యోసేపు ఒక కలనుకన్నాడు. యోసేపు ఆ కలను తన అన్నలకు వివరించినప్పుడు వారు మరి ఎక్కువగా యోసేపును ద్వేషించారు. నీవు మామీద అధికారివి అవుతావా అంటూ అతని మీద పగబట్టారు.



2


సూర్యుడు, చంద్రుడు మరియు పదకొండు నక్షత్రములు తనకు సాష్టాంగపడినట్లు యోసేపు మరియొక కలను కని తన తండ్రితోను, తన అన్నలతోను చెప్పినప్పుడు యాకోబు యోసేపుపై కోపగించాడు.
3


ఒక రోజు యాకోబు యోసేపును మందలను కాయుచున్న అతని అన్నలదగ్గరకు వారి క్షేమము తెలిసికొనుటకై పంపించాడు. దూరమునుండి వారు యోసేపునుచూచి "ఇదిగో కలలు కనువాడు వచ్చుచున్నాడు వీడిని చంపుదాం" అని దురాలోచన చేశారు. తన ముందున్న ఈ ప్రమాదం యోసేపుకు తెలియదు.
4


ఇందుకు పెద్దవాడైన రూబేను ఒప్పుకొనక యోసేపును కాపాడదలచి "అతని రక్తము చిందింపక" అతని గుంటలో పడవేయమని వారితో చెప్పాడు. పొద్దుగ్రుంకినప్పుడు ఎలాగోలా యోసేపును కాపాడాలని రూబేను అనుకున్నాడు.
5


యోసేపు తన అన్నలదగ్గరకు వచ్చినప్పుడు వారు అతనిని పట్టుకుని యాకోబు యోసేపుకు కుట్టించిన విచిత్రమైన అంగీని తీసివేసి యోసేపును గుంటలో పడవేశారు.
6


రూబేను లేని సమయములో వారు యోసేపును గుంటలోనుండి బయటకు తీసి ఐగుప్తునకు ఒంటెలపై వెళుతున్న కొందరిని వారు చూశారు.
7


"మనం యోసేపును ఇష్మాయేలీయులకు అమ్మివేద్దాం" అన్నాడు యూదా. అందుకు మిగతావారు సమ్మతించారు. వారు యోసేపును ఇరువది తులముల వెండికి అమ్మివేశారు.
8


నిస్సహాయుడైన యోసేపును ఆ వర్తకులు తనకుటుంబానికి తనదేశానికి దూరంగా  ఐగుప్తుకు తీసుకువెళ్ళారు.
9


ఇది నీకుమారుని అంగీయేనా? ఇది మాకు అరణ్యములో దొరికింది, దుష్టమృగము యోసేపును చంపివేసిందని వారు యాకోబుకు అబద్ధములు చెప్పి నమ్మించారు. యాకోబు తన బట్టలు చింపుకొని తన కుమారుని నిమిత్తమై ఎంతో దుఃఖించాడు. అతనిని ఎవరుకూడా ఓదార్చలేకపోయారు.
10


ఐగుప్తులో యోసేపు ఒంటరితనంవలన భయపడిఉంటాడు. తనయింటి కోసం అతను పరితపించి ఉంటాడు, కాని తప్పించుకునే మార్గంలేదు. ఐగుప్తులో ఒకగొప్ప అధికారి పోతీఫరు ఇంటిలో యోసేపు బానిసగా ఉన్నాడు. కాని పోతీఫరు యోసేపుయొక్క నమ్మకత్వాన్ని చూశాడు.
11


పోతీఫరు యోసేపుతో “నీవు చేస్తున్న పనులన్నిటిలో నీవు సఫలమగుచున్నావు”, “దేవుడు నీకు తోడుగా ఉన్నాడు”, నా యింటి వ్యవహారములన్నింటిని నీవే చూడు, నాసేవకులందరిపై నిన్ను విచారణకర్తగా నియమిస్తున్నాను అని అన్నాడు.
12


యోసేపును బట్టి దేవుడు పోతీఫరును ఎంతగానో ఆశీర్వదించాడు. యోసేపు తన పనిలో మరింత నమ్మకత్వమును తన యజమానునికి చూపించాడు.. ఇప్పుడు యోసేపు గొప్ప శోధనను ఎదుర్కోబోతున్నాడు.
13


పోతీఫరు భార్య ఒక పనికిమాలిన స్త్రీ. తనతో పాపము చేయమని ఆమె యోసేపును చాలా శోధించింది. తన యజమానుడైన పోతీఫరుకు అన్యాయం చేయుటకు మరియు దేవునికి వ్యతిరేఖముగా పాపము చేయుటకు యోసేపు ఒప్పుకొనలేదు.
14













ఇష్టమైన కుమారుడు బానిసగా మారుట

ఈ కథను మనము బైబిలులో

ఆదికాండము 37 నుండి 39 వరకు ఉన్న

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!